జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :95 పేజీలు 8 వెల : 5 గురువారం 25 డిసెంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489





ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శు భాకాంక్షలు తెలిపారు.

# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం

అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్

2లో..

ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు
అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు
ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు..
చంద్రబాబు, లోకేశ్ అభినందనల

ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు.



పిపిపి విధానం దేశవ్యాప్తంగా అమలువుతోంది
విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాల్సిందే
అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ

# పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు



అమరావతి: పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పీపీపీ విధానంపై ముందుకేనని తేల్చి చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు ఉంటుందని తెలిపారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల వ్యవహారం కూటమి సర్కార్, వైసీపీ మధ్య తీవ్రమైన యుద్ధానికే తెరలేపింది.. పీపీపీ మోడ్‌ను వ్యతిరేకిస్తూ వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించి.. చివరకు కోటికి పైగా సంతకాలను గవర్నర్‌కు అందజేసిన విషయం విదితమే కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించనున్న మెడికల్ కాలేజీల టెండర్ల ప్రక్రియపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య మౌలిక సదుపాయాల కల్పన విషయంలో వెనక్కి తగ్గేదే లేదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. టెండర్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, బిడ్డర్స్ తో నేరుగా సంప్రదింపులు జరపాలన్న సూచన కూడా చేశారు. ఆదోని మెడికల్ కాలేజీ విషయంలో ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం ఖరారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కాలేజీ నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం విజయవంతంగా అమలులో ఉందని గుర్తుచేసిన చంద్రబాబు.. ఏపీలో కూడా మెడికల్ కాలేజీలను అదే విధానంలో నిర్మించి, ప్రజలకు భారంలేకుండా మెరుగైన వైద్య విద్య అందిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకం. ఇందులో రాజీ లేదు. ఆలస్యం లేకుండా ముందుకు వెళ్లాలి అని తేల్చి చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు.. సీఎం వ్యాఖ్యలతో టెండర్ల ప్రక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. వైద్య రంగ విస్తరణలో ప్రభుత్వం దూకుడుగా ముందుకెళ్తుండటంతో.. రాష్ట్రంలో వైద్య విద్యకు కొత్త ఊపు రానుంది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోవాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



2లో..

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

ఇంట్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెకు పరామర్శ

కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత

వికలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్



2లో..

## నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్ల

రాష్ట్రంలో బిఆర్ఎస్, కెసిఆర్ ఇక గత చరిత్రే

కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు

వరుస ఓటములు ఎదురయినా సిగ్గురాలేదా

నన్నూ..నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే

కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా

ఫామ్‌హౌజ్‌నే జైలుగా మార్చుకుని ఉంటున్నావని గుర్తుంచుకో నీలా పాస్‌పోర్టు బ్రోకర్ దందా చేసి పైకి రాలేదు సొంత చెల్లిని మెడబట్టి గెంటిన కెటిఆర్ నాపై విమర్శలా నీలాంటి వారిని చాలామందిని చూసా..గుర్తుంచుకో కిందిస్థాయి నుంచి వచ్చి సిఎంగా అయ్యా కొడంగల్ సభలో కెసిఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన రేవంత్




2లో..

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే

బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు



2లో..

## ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

శిలాజ ఇంధనాల వాడకం కూడా ఓ కారణం

నేను మూడ్రోజుల్లోనే ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డా

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



2లో..

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతాం

కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



2లో..

## హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి రుషికొండ ప్యాలెస్

అన్ని విధాలుగా ఆలోచన చేస్తున్నాం

ప్యాలెస్ వినియోగంపై ఉపసంఘం చర్చ

## యాప్ సక్సెస్ అయ్యిందన్న మరునాడే వెతలు



2లో..

చల్లటి చలిలో యూరియా కోసం క్యూలు

నర్సింపహులు పేట మండలంలో రైతులకు కష్టాలు

గత కొన్ని రోజులుగా యూరియా నిల్వలు లేకపోవడం, ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా యూరియా తీసుకోవాలని ఇటీవల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు.

# నేనున్నంత కాలం..నీకు అధికారం కల్లే



మహబూబ్‌నగర్:తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్లు పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారని కేసీఆర్ , ఆయన కుటుంబంపై నిప్పులు చెరిగారు. అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడిన సీఎం, తనను , తన కుటుంబాన్ని గతంలో కేసీఆర్ వేధించారని, జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన పాపాలే ఆయనను వెంటాడుతున్నాయి. జైల్లో పెట్టి ప్రభుత్వ ఖర్చుతో ఆయనకు తిండి పెట్టడం ఎందుకని నేను ఒక్క కేసు కూడా పెట్టకుండా వదిలేశాను. కానీ ఇప్పుడు సోయి లేకుండా మాట్లాడుతూ తోలు తీస్తా అని స్థాయి లేని మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలకు ప్రతిసవాల్ విసురుతూ, 'రా.. నీ చింతమడకకు రమ్మంటావా లేక కొడంగల్ వస్తావా? ఎక్కడైనా తేల్చుకుందాం. మటన్ కొట్టు మస్తాన్ దగ్గర పొట్టేలును కోసిన తర్వాత తోలు తీసే పని కేసీఆర్‌కు ఇమ్మని చెప్పాను. సాయంత్రం వెళ్లేటప్పుడు దావత్ కోసం ముక్కో బొక్కో ఇచ్చి పంపమని సూచించాను. నన్ను గెలికితే నేను మాట్లాడటం మొదలుపెడితే నువ్వు ఉరి వేసుకుని చస్తావు.

మల్లన్న సాగర్‌లో పడి చావాల్సిందే అని అన్నారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే భయంతో సొంత బిడ్డను, అల్లుడిని వెళ్లగొట్టాడని, సొంత చెల్లెలిని పండుగకు కూడా ఇంటికి పిలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. 'పిడకల మూతి బోడిలింగం లాంటి కేటీఆర్, నువ్వు, నీ జాతి అంతా వచ్చినా నేను భయపడను. మీ రాజకీయం ఏంటో చూపిస్తా, రాసి పెట్టుకో' అని సవాల్ విసిరారు.

సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి , ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు



మెదక: సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు.'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించిండ్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగురి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెల్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తిండ్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచిండ్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది.

ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

**గుంటూరు:** గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

కరీంనగర్:గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది.


## యాప్ సక్సెస్ అయ్యిందన్న మరునాడే వెతలు

వరంగల్: యూరియా యాప్ సక్సెస్ అని ప్రకటించుకున్న ప్రభుత్వానికి సవాల్ విసిరేలా రైతులు మళ్లీ క్యూ కట్టారు. యూరియా కోసం బారులు తీరారు. ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన యాప్ విజయవంతం అయ్యిందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. మరునాడే రైతుల అగచాట్లు కనిపించాయి. యాసంగి పంటల సీజన్ ప్రారంభం కావడంతో యూరియా కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. మొక్కజొన్న, వరి పంట సాగుతో పాటు పలు పంటలకు యూరియా అవసరం ఉండడంతో బారులు తీరారు. గత కొన్ని రోజులుగా యూరియా నిల్వలు లేకపోవడం, ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా యూరియా తీసుకోవాలని ఇటీవల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. యాప్‌తో పంపిణీ ఇప్పుడు లేదనడంతో బుధవారం నర్సింహులు పేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన పీఏసీఎస్ కార్యాలయాలకు 1150 బస్తాలు యూరియా వచ్చాయి. విషయం తెలుసుకున్న 500 మందికి పైగా రైతులు చలికి వణుకుతూ యూరియా కోసం బారులు తీరారు. క్యూలైన్ల వద్ద తోపుతాట జరగడంతో పలువురు రైతులు కిందపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి తోపులాట జరగకుండా ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు.

ఒక్కో రైతుకు పంటల ఆధారంగా యూరియాను పంపిణీ చేశారు. కొంతమందికి యూరియా రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

# ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవు తోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌పెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కరాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధి భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని,



పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎప్పుడు వచ్చినా రెండు మూడు రోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది.కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీ లో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది. బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. 'నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా' అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

## నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు



నిజామాబాద్: రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ.1.70 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామనిపేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

న్యూఢిల్లీ/అమరావతి: శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం



ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

### మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

తిరుపతి: భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది.

శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు.

## హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి రుషికొండ ప్యాలెస్

అమరావతి: విశాఖ రుషికొండ ప్యాలస్‌పై మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగిందని... హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ప్యాలెస్‌ను ఇచ్చే అంశంపై పరిశీలించినట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కానీ కొంతమంది హోటల్ కోసం అదనపు స్థలం కావాలని అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు స్థలంలో ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనలోకి వస్తాయని.. ఆ 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదన్నారు. తమకు ఇదో సవాల్‌గా మారిందన్నారు. ఎల్లుండి మరోసారి సమావేశం అవనున్నట్లు చెప్పారు. రుషికొండ నిర్మాణాలపై మళ్ళీ నిర్మాణాలు చేసే అవకాశం ఉందని.. పైన రెండు ఫ్లోర్లు వేసుకునే అవకాశం ఉందన్నారు. రుషికొండ చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు, టూరిస్ట్ అవసరాల కోసం ఉంచుతామని చెప్పారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్ఫియర్ కోర్ వంటి గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని మంత్రి పయ్యవుల కేశవ్ పేర్కొన్నారు. రుషికొండపై ఇప్పుడు తలబద్దలు కొట్టుకోడానికి ఆనాటి ప్రభుత్వమే కారణమని ఏపీ టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. ఆదాయం వచ్చే భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. మరోసారి రుషికొండ వినియోగంపై చర్చ జరుగుతుందన్నారు. అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని.. వయబుల్ ప్రాజెక్ట్ ఏంటి అనే అంశంపై దృష్టి పెట్టామని తెలిపారు. సముద్రం ఆటు పోట్ల వల్ల రుషికొండ కింద 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయన్నారు. ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనల పరిధిలోకి ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఊగా.. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 3వ భేటీ బుధవారం జరిగింది.



**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీమాన్ జిష్ణు దేవ్ వర్మ వనపర్తి వచ్చిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికిన వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి .**

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు.

**రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు కిల్లో సాయిరాం.**

**(అరకులోయ ఉదయం న్యూస్.)**



అరకులోయ మండల కేంద్రం కంతబౌన్సు గుడ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు సందర్శించి తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి అందుతున్న సదుపాయాలు విద్య పై ఆరా తీశారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో వాచ్ మెన్, ఏఎన్ఎం, కమాటి, నియమించాలని మరుగుదొడ్లు అరకొరగా ఉందని రన్నింగ్ వాటర్ సమస్య పరిష్కరించాలని తరగతి గదులు పెంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్ పాఠశాల సిబ్బంది ఆయన దృష్టికి తీసుకురాగ పాఠశాలలో ఉన్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని ఆయన అన్నారు.అలాగే విశిష్టమైన స్థానం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేలా నాణ్యమైన విద్య అందించాలని కోరారు.విద్యార్థులకు క్రమశిక్షణ సమాజం పై అవగాహన ఇతరులతో మాట్లాడే తీరు పెద్దలను గౌరవించడం వ్యక్తిగత పరిశు భ్రత చేతిరాత

తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు చాలా నైపుణ్యాలు ఓపిక అవసరమని ఎస్టీ కమిషన్ సభ్యుడు పేర్కొన్నారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం తో అరకు వేలి మండల సర్పంచ్ మాజీ సర్పంచ్ వంతల పూర్ణ,టిడిపి నేత మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్,మా మాడగడ పంచాయతీ వార్డు సభ్యుడు వంతల దేవిడ్,పెదలబుడు పంచాయతీ వార్డు సభ్యుడు లబుడుబారికి బారికి లక్ష్మణ్,గొల్లోరి స్వామి రాజు,

మాడగడ పంచాయతీ పీసా కమిటీ సభ్యుడు కిరణ్ ,టిడిపి పార్టీ గ్రామ కమిటీ ఉప అధ్యక్షుడు లక్ష్మీపతి ఉన్నారు.

# జోగులాంబ అమ్మవారి దర్శనానికి విచ్చేసిన గవర్నర్ విష్ణుదేవ్ వర్మకు ఘన స్వాగతం.

**ఉదయం న్యూస్ వనపర్తి**



పలికినా..తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి నేడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ప్రముఖ శక్తిపీఠం అల్లంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఘన స్వాగతం పలికారు.బిగవర్నర్ ఆలయానికి చేరుకున్న వెంటనే డాక్టర్ మల్లు రవి పుష్పగుచ్ఛం అందించి సంప్రదాయబద్ధంగా ఆహ్వానించారు. అనంతరం గవర్నర్ తో కలిసి జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధి ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని వారు ప్రార్థించారు.

దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, ఆలయ పరిరక్షణ చర్యలపై గవర్నర్ కి ఆలయ అధికారులు వివరించారు. ఆలయ ప్రాధాన్యతను వివరిస్తూ జోగులాంబ అమ్మవారి ఆలయం దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన శక్తిపీఠమని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి జోగులాంబ ఆలయం ప్రతీకగా నిలుస్తోందని, ఇలాంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ , జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీస్, అల్లంపూర్ శాసనసభ్యులు విజేయుడు డీసీసీబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమలేష్ , ఆలయ ఈఓ,అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విశ్వకళ్యాణం కోసం శ్రీశ్రీ మహాలక్ష్మి ధన్వంతరి మహాయాగం.

**ఉదయం న్యూస్ వనపర్తి**

హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . విష్వక్సేన గోశాల సేవార్థి రామాచార్యులు ఆధ్వర్యములో మాజీ కౌన్సిలర్ బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల.శారద వారి స్వగృహంలో ప్రజలంతా పాడి పంటలతో,సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టాయిశ్వర్యలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీశ్రీ మహాలక్ష్మి ధన్వంతరి యాగం నిర్వహించారు. సిద్ధాంతి రామాచార్యులు ఈ యాగం విష్టత తెలిపి భక్తులకు తమ అమూల్యమైన ప్రవచనాలు తెలిపారు. శ్రీశ్రీ మహాలక్ష్మి ధన్వంతరి యాగం చాలా విశిష్టమైంది అని ఈ యాగం ఆచరించిన వారితో పాటు ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టాయిశ్వర్యలతో ఉంటారని తెలిపారు. శ్రీశ్రీ మహాలక్ష్మి ధన్వంతరి యాగంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు. మాజీ కౌన్సిలర్ నందిమల్ల.శారద ఆహ్వానం మేరకు మాజీ మంత్రివర్యులు శ్రీశ్రీ మహాలక్ష్మి ధన్వంతరి యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్ధాంతి ప్రముఖ పండితులు రామాచార్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,వాకిటి .శ్రీధర్,నందిమల్ల.అశోక్,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా పథకంపై తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఇకపై నాగలి పట్టి సాగు చేసే రైతులకే రైతు భరోసా నిధులని స్పష్టం చేసిన సీఎం రేవంత్.

సాగుకు అనుకూలంగా లేని భూములకు గతంలో ఇచ్చినట్లు రైతు భరోసా ఇవ్వడం సాధ్యం కాదని వెల్లడి.

ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి.

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో కీలక మార్పులు చేస్తోంది. ఈ పథకం అమలు, మార్గదర్శకాలపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమైన ప్రకటన చేశారు. ఇకపై రైతు భరోసా నిధులను కేవలం సాగు చేసే రైతులకే అందించాలని ఆయన ఆదేశించారు. సాగుకు అనుకూలంగా లేని భూములకు గతంలో ఇచ్చినట్లుగా ఇవ్వడం సాధ్యం కాదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని ప్రారంభించింది. రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.4 వేల చొప్పున రెండు సీజన్లకు రూ.8 వేలు మొదట చెల్లించింది. ఆ తర్వాత పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.5 వేలకు పెంచింది. అయితే, ఈ పథకంలో అనర్హులు లబ్ధి పొందుతున్నారని ఆరోపణలు వచ్చాయి. వ్యవసాయం చేయని వారు, బీడు భూములు, కొండలు, గుట్టలు ఉన్న భూములకు కూడా నిధులు పొందినట్లు గుర్తించారు.

అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధు పథకాన్ని రైతు భరోసా పథకంగా మార్పు చేస్తూ,ఎకరాకు పెట్టుబడి సాయం రూ.6 వేలకు పెంచింది. ఈ పథకం ద్వారా అనర్హులు సైతం లబ్ధి పొందుతున్నారని రేవంత్ ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో అర్హులైన రైతులకే ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయానికి వచ్చింది. సాగు చేసే భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించారు.

# హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో 7 మండలాలకు సంబంధించిన

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్యుత్ సంబంధిత సమస్యలు, యాసంగి పంటల విధానం, యూరియా సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలు,పాఠశాల మౌలిక వసతులు,మండలాల్లో మెడికల్ క్యాంపులు గ్రామాల్లో ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై సమీక్ష..

సమీక్షా సమావేశంలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్, మెడికల్ ఆఫీసర్లు,ఏఈలు, ఎంపిఓలు, ఎంఈవో లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగదేవ్ పూర్ మండలంలోని తీగుల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మేజర్, మైనర్ రిపేర్లను పరిశీలించారు. వాటర్ కనెక్షన్, టాయిలెట్స్ లో ట్యాప్ లీకేజీలు చెక్ చేసుకోవాలని రిపేర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి అయ్యేలా పని చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. పిఎచ్ సి లోపల ఎల్లపుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బందిని ఆదేశించారు. ప్రాంగణం బయట చెత్త చెదారం పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు.

# న్యూ ఇయర్ వేడుకల వేళ హద్దులు దాటితే కఠిన చర్యలు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్న సీపీ

ఈవెంట్‌లకు పోలీస్ అనుమతి, సీసీటీవీ ఏర్పాటు తప్పనిసరి అని వెల్లడి.

రాత్రి 10 గంటలకే లౌడ్ స్పీకర్లు, సౌండ్ సిస్టమ్‌లు క్లోజ్ చేయాలని ఆదేశాలు..

ఈ నెల 31న రాత్రి 9 గంటల నుంచే డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ ఉంటుందన్న సజ్జనార్.

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేలా చూడడానికి హైదరాబాద్ పోలీసులు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో న్యూ ఇయర్ ఈవెంట్లలో నిర్వాహకులు గానీ, ప్రజలు గానీ హద్దులు దాటినా లేక నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కొత్త సంవత్సరం సంతోషం లేకుండా పోతుంది అంటూ ఆయన వార్నింగ్ ఇచ్చారు.న్యూ ఇయర్ సందర్భంగా నగరంలో నిర్వహించే పార్టీలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధి విధానాలపై సీపీ సజ్జనార్ క్షేత్రస్థాయి పోలీస్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీ ఎమ్ ఎఫ్ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఆవుల కృష్ణకిషోర్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ బద్వేలు నియోజకవర్గ అధ్యక్షుడిగా ఆవుల కృష్ణ కిషోర్ ఎన్నికయ్యారు. ఆమేరకు రాష్ట్ర అధ్యక్షులు ఢిల్లీ బాబు రెడ్డి, జాతీయ నాయకులు శ్రీనివాస్ సమక్షంలో కడప జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ కార్యదర్శులు సుధీర్ కుమార్ రామచంద్ర ల ఆధ్వర్యంలో కడపలోని ప్రెస్ క్లబ్ లో ఎన్నిక జరిగింది. అనంతరం బద్వేలులో ఏపీఎంఎఫ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా దేవిరెడ్డి వెంకట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పలపాటి రఘు రాములు, ట్రెజరర్ గా దేరంగుల నరసింహులు, సహాయ కార్యదర్శులుగా ఏ. కిషోర్, డి శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాజారెడ్డి, రహీమ్, రవికుమార్, ఓబయ్య, బాలస్వామి, చాంద్ బాషా, తదితరులు ఎన్నికయ్యారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీ ఎంఎఫ్ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ఏపీ ఎంఎఫ్ అధ్యక్షులు ఆవుల కృష్ణకిషోర్ పేర్కొన్నారు.

# కొక్కెరంచ గ్రామ క్రిస్మస్ సంబరాలు

**ఉత్తేజిత ఆత్మకూరు**



, ఆత్మకూరు : కొత్తపల్లి మండలంలోని కొక్కెరంచ గ్రామంలో సీఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కీ.శే.పెద్దమాడుగుల నాగశేషన్న జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు పెద్ద మాడుగుల నాగన్న సహకారంతో జాతీయ స్థాయి (ఆరు పండ్ల) ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సీఎం నాగేశ్వర రావు, టి.నాగరత్నం, ఎం.స్వాములు, టి.లక్ష్మన్నలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సందర్భంగా ఈ నెల 26 నుంచి ఈ పోటీలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.40 వేలు, రెండో బహుమతిగా రూ.30 వేలు, మూడో బహుమతిగా రూ.20 వేలు, నాల్గో బహుమతిగా రూ.10 వేలు, ఐదో బహుమతిగా రూ.7 వేలు, ఆరో బహుమతిగా రూ.4 వేలు, ఏడో బహుమతిగా రూ.3 వేలు, ఎనిమిదో బహుమతిగా రూ.2 వేలు బహూకరించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల రైతులు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే జాతీయ స్థాయిలో ఈ పోటీలను ఒక్కడే నిర్వహించడం పట్ల నిర్వాహకులు, గ్రామస్తులు దాతను ప్రశంసించారు. ఈ పోటీలకు వచ్చే వారందరికీ భోజన వసతి కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే టోర్నమెంట్ నిర్వహణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేందుకు రామానాయుడు వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. వివరాలకు 9705852592, 9703235755, 9949166964, 99897993164 నెంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# బద్వేల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలి. సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలతో కలిసి బద్వేలు ఆర్డికి వినతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల మీడియా మిత్రుల అవస్థలు అధికారులు గమనించి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలి.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ.పెద్దులపల్లి బాలు.బద్వేల్ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పాటు అయిన తర్వాత రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు ఏదైనా సమావేశం నిర్వహించుకోవాలంటే సొంత భవనాలు లేనటువంటి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు ఇబ్బందులు పడుతున్నారని ఏదైనా మాట్లాడుకోవాలంటే ఏదైనా సమస్య పట్ల ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం వస్తే వివిధ ప్రవేటు కార్యాలయాల్లో ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పత్రికా ప్రకటనలు నిర్వహించుకుంటా ఉన్నారు మీడియా మిత్రులు కలిసి కూర్చొని మాట్లాడుకోవాలి అన్న వారికి ఏదైనా సమస్య వస్తే మాట్లాడుకుని చర్చించుకోవడం కోసం మీడియా మిత్రులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనిని బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీ అధికారులు ఒక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తే బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి అన్ని పార్టీలు ప్రజాసంఘాల వారికి మీడియా మిత్రులకు సహరించిన వారవుతారని తక్షణమే అధికారులు ఈ అంశంపై ఆలోచించి నిర్ణయం తీసుకొని బద్వేల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని అందుకు బద్వేల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు నిండుగా ఉన్నాయని అధికారులు ఆలోచిస్తే ఇది సమస్య కాదని ఆయన అన్నారు అధికారులు తక్షణం దీనిపైన ఒక నిర్ణయం తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కోసం పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర ముండ్లపాటి పిచ్చయ్య, జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, డి బిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిన్నయ్య, బీసీ నాయకులు వెంకటసుబ్బయ్య ఆచారి, దళిత నాయకులు ముత్యాల చెనరాయుడు, జార్జి తదితరులు పాల్గొన్నారు.

# కోటావీధి రస్తాను విస్తరణ పనులు చేయండి...


**హొళగుంద ఉదయం న్యూస్**





మండలం కేంద్రంలో బుధవారం బస్టాండ్ నుండి వెళ్లే ఇరుకుగా ఉన్న కోట వీధి రాస్తాను విస్తరణ పనులను వెంటనే చేయాలని వార్డ్ సభ్యుడు గడియ రుద్ర గౌడ్ ప్రభుత్వ, ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. అసలే ఇరుకు ఉన్న రోడ్డు మార్గంలో అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపివేయడంతో అటు ఇటుగా రాకపోకలకు చాలా అంతరాయం కలుగుతుంది. ఈ విషయం గురించి గతంలో అధికారులకు తెలిపిన ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో రాకపోకలు పంపించు పోతున్నాయి స్తంభించిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఇరుకుగా ఉన్న కోటా వీధి వస్తాను వెంటనే విస్తరణ పనులు చేపట్టి వెడల్పుగా చేయాలని అన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



# కడప జిల్లా టిడిపి అధ్యక్షులు భూపేష్ రెడ్డికి అభినందనలు తెలిపిన డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్య నారాయణరెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని వారి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువా ,గజమాల ,పూల బొకే తో ఘనంగా సన్మానించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పార్టీని మరింత బలోపేతం చేసి, జిల్లాను టీడీపీకి కంచుకోటగా తీర్చిదిద్దాలని డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. పార్టీ కోసం మీరు చేసే ప్రతి ప్రయత్నంలో తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# వినియోగదారుల దినోత్సవంలో జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ.

**హొళగుంద, ఉదయం న్యూస్**



మండల కేంద్రంలో:గత వారం క్రితం నిర్వహించిన జాతీయ వినియోగదారుల దినోత్సవం 2025 కార్యక్రమం నందు హొళగుంద జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు.ఇందులో జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రవల్లిక జూనియర్ యంపిసి విద్యార్థిని ఇంగ్లీష్ మీడియంలో ద్వితీయ బహుమతి,రియాన్ జూనియర్ సీఈసీ విద్యార్థిని తెలుగు మీడియంలో తృతీయ బహుమతి పొందారు.దీంతో కళాశాలక ప్రిన్సిపాల్ ప్రవీణ మరియు కళాశాల సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# రాఘవేంద్ర స్వామి సన్నిధిలో కాంతారా హీరో ..

**ఉదయం న్యూస్ మంత్రాలయం:**



ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి బృందావనం దర్శనార్థం బహుభాషా నటుడు, కాంతారా చిత్రం హీరో రిసిబ్ శెట్టి కుటుంబ సమేతంగా మంగళవారం రాత్రి మంత్రాలయంకు వచ్చారు. బుధవారం ఉదయం శ్రీ మఠం చేరుకున్న వీరికి మఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. కాంతారా హీరో రిషిబ్ శెట్టి కుటుంబ సభ్యులు మూలరాముల పూజలో పాల్గొన్న అనంతరం గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని హారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూలా బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు వీరికి శేష వస్త్రము ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. కాంతారా హీరోతో ఫోటోలు దిగడానికి భక్తులు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో మఠం సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, సహాయ పీఆర్ఓ వ్యాసరాజాచార్ , జయతీర్థ ఆచార్ , శ్రీమఠం మీడియా ఇంచార్జ్ శ్రీనిధి కరణం , బసవ, మఠం ప్రోటోకాల్ కానిస్టేబుల్ రంగస్వామి, సూపర్వైజర్ రాఘవేంద్ర, హనుమ తదితరులు ఉన్నారు.



# ఆరావళి పర్వత విధ్వంసాన్ని అడ్డుకోవాలి

హైదరాబాద్: ఢిల్లీకి సమీపంలోని అరావళి పర్వత శ్రేణుల్లో కార్పొరేట్ల హిల్ హౌస్‌లు పెరిగిపోతున్నాయని, పర్యావరణానికి, నీటి వనరులకు ఇది తీవ్ర నష్టమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరా÷-యవారణ విధ్వంసానికి పరాకాష్ట అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జ్యోతితో కలిసి విలేకరుల సమావేశంలో రాఘవులు మాట్లాడారు. ఆరావళి విధ్వంసాన్ని అడ్డుకోకపోతే దేశానికి తీవ్ర ముప్పు తప్పదన్నారు. ప్రకృతిని విధ్వంసం చేసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కంలను ప్రయివేటు పరం చేసేందుకే మోడీ ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందన్నారు. తాజాగా ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో దేశానికే అత్యంత ప్రమాదకరమైన నాలుగు చట్టాలకు కేంద్రం ఆమోద ముద్ర వేసుకుందని, వాటి పరిణామాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతున్నాయని హెచ్చరించారు. వాటికి వ్యతిరేకంగా కలిసొచ్చే శక్తులన్నింటిని, పార్టీలను కలుపుకుని దేశవ్యాప్త పోరాటాలను నిర్వహించబోతున్నామని తెలిపారు. కార్పొరేట్లకు అధిక లాభాలు గడించేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఇప్పటివరకూ విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వ ఆధీనంలో నడిచేదని, దాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే మోడీ సర్కారు విద్యుత్ సవరణ చట్టాన్ని చేసిందని విమర్శించారు. ఈ చట్టం వల్ల క్రాస్ సబ్సిడీ ఎగిరిపోతుందని, రైతులు, పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కోల్పోతారని వివరించారు.

అదాని, అంబాని, గోద్రెజ్, సుజాన్, వంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఎప్పటి నుంచో పంపిణీ వ్యవస్థను తమకివ్వాలని ఒత్తిడి తేవడంతోనే మోడీ సర్కారు ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. తెలంగాణలో మూడో డిస్కమ్ ఏర్పాటును రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించడాన్ని తప్పుబట్టారు. 'విబి జి ఆర్‌ఎంజి' చట్టం రాష్ట్రాలకు పెనుభారంగా మారబో తోందని, ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రాలు 40 శాతం నిధులను ఖర్చుచేయకపోతే కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులను ఆపేస్తుందని తెలిపారు. దేశంలోనే ఎక్కువ పనిదినాలను వాడుకుంటున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోబోతున్నాయని నొక్కి చెప్పారు. 'సబ్‌కా బీమా సబ్‌కా రక్ష కాదు సబ్‌కీ బీమా కరోడ్‌పతికా రక్ష' అనే ఇన్సూరెన్స్ చట్టంలో మార్పులున్నాయని, విదేశీ సంస్థలకు ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని విమర్శించారు. శాంతి పేరుతో తీసుకొస్తున్న న్యూక్లియర్ లయబులిటీ బిల్లు విదేశీ సంస్థలు కంపెనీలు స్థాపించే అవకాశాన్ని కలిస్తుందని, ప్రమాదాలు జరిగితే కంపెనీల బాధ్యత కాదని ఆ చట్టంలో పేర్కొనడం దేశానికే ప్రమాదకరమని హెచ్చరించారు. నిజమైన దేశభక్తులు ఎన్‌డిఎ, దాని మిత్రపక్షాలు కాదని, దేశ రక్షణ కోసం కొట్లాడుతున్న కమ్యూనిస్టులు, లౌకికశక్తులు, ప్రజలు నిజమైన దేశభక్తులని స్పష్టం చేశారు. బిజెపి చేతుల్లో ఇసి పావుగా మారిందన్నారు.

# హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

వాషింగ్టన్: హెచ్-1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్టిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు.

విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు.హెచ్-1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్-1బి వీసాల కోసం వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు.

చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు.హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# సేవ్ ఆరావళి కోసం ఉద్యమించాలి !

ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యథేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యథారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది.చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను

కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు.

అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ డమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25

వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత.

# అమెరికా నార్త్‌కరోలినాలో కూలిన వ్యాపార జెట్

న్యూయార్క్ అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రంలో ఒక వ్యాపార జెట్ కూలిపోయి, విమానంలో ఉన్న ఏడుగురు మరణించారు. నాస్కర్ బృందాలు మరియు ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఉపయోగించే నార్త్ కరోలినాలోని ప్రాంతీయ విమానాశ్రయంలో ఈ ప్రమాదం జరిగింది. రిటైర్డ్ నాస్కర్ డ్రైవర్ గ్రెగ్ బిఫిల్, అతని కుటుంబంతో సహా విమానంలో ఏడుగురు వ్యక్తులు ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రమాదం తర్వాత విమానం పేలి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం గ్రెగ్ బిఫిల్ నడుపుతున్న కంపెనీకి రిజిస్టర్ చేయబడిన సెస్నా అ550 విమానం షార్లెట్‌కు ఉత్తరాన 72 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్టేట్స్‌విల్లే ప్రాంతీయ విమానాశ్రయం నుండి బయలుదేరింది. కానీ ల్యాండ్ చేయడానికి ప్రయత్నిస్తుండగా కూలిపోయిందని నార్త్ కరోలినా హైవే పెట్రోల్ తెలిపింది. ప్రమాదం జరిగిన సమయంలో చినుకులు, మేఘావృతమైన వాతావరణం ఉందని ంఇఇబీచిIజీబిరIస వాతావరణ సంస్థ నివేదించింది. ఫ్ల÷తిణరబింలిజీసI.ఇనీప పోస్ట్ చేసిన ట్రాకింగ్ డేటా ప్రకారం, విమానం ఉదయం 10 గంటల తర్వాత విమానాశ్రయం నుండి బయలుదేరింది, కానీ తిరిగి ల్యాండ్ అయ్యే ప్రయత్నంలో కూలిపోయి మంటలు చెలరేగాయి.

# మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

ములుగు: మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా.ఈ సారిగా నూతనంగా నిర్మించిన గ్దదెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు.



# ఎఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

## ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు

## ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

హైదరాబాద్ ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్-టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం

ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్శిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుచూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## మధి రాజ్ కార్పొరేషన్ ఏర్పాటుతో మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తాం.వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



మత్స్యకారుల అభివృద్ధికై పాటుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం.ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుతో ప్రత్యేక చర్యలు చేపట్టిన ప్రభుత్వం.మత్స్యకారులకు ఇక మంచి రోజులే.వనపర్తి జిల్లాలో 2 కోట్ల 20 లక్షల చేప పిల్లల పంపిణీకి రంగం సిద్ధం.957 నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు స్పష్టం.తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ మత్స్యకారుల అభివృద్ధి కోసం పాటుపడి ఉందని, రానున్న రోజులన్ని మత్స్యకారులకు మంచి రోజులేనని, ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముదిరాజుల, మత్స్య సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం వనపర్తి పట్టణంలోని నల్లచెరువులో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారితో కలిసి ఆయన చేప పిల్లలను విడుదల చేశాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పెద్ద సామాజికవర్గమైన ముదిరాజ్ మరియు మత్స్యకారుల, అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం చట్టం ద్వారా కార్పొరేషన్ స్థాపించి మత్స్యకారులకు ఋణాలు, సామగ్రి సరఫరా, మార్కెటింగ్ సహాయం లాంటి అనేక సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.వనపర్తి జిల్లాలో మొత్తం రెండు కోట్ల 20 లక్షల చేప పిల్లలను 957 నీటి వనరులలో విడుదల చేస్తున్నామని ఈ మత్స్య సంపద ద్వారా మత్స్యకారుల ఉపాధి మెరుగు పడుతుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఈ చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో అధికారులు ఎక్కడ ఎలాంటి పొరపాటు చేయకూడదని గుర్తింపు ఉన్న ప్రతి నీటి వనరుకు ప్రభుత్వ ఉచిత చేప పిల్లల పంపిణీ జరగాలన్నారు.కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ మాజీ కౌన్సిలర్లు, మధ్య సహకార సంఘం నాయకులు నందిమల్ల చంద్రమౌళి, చుక్క రాజు, కిరణ్, మైనార్టీ నాయకులు రహీం, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడిమెట్ల నాగార్జున రెడ్డి గారిని పరామర్శించిన మాజీ ఎంపీ బుట్టా రేణుక గారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ నాగార్జున రెడ్డి గారు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఎమ్మిగనూరు పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక గారు నిన్నటి రోజున వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న శ్రీమతి బుట్టా రేణుక గారు, వారికి మనోధైర్యం చెప్పి త్వరితగతిన పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన అన్ని సహాయాలు పార్టీ తరపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.



ఈ పరామర్శ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరూపాక్షి రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యకర్గ సభ్యులు కోరిశెట్టి మధుబాబు, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ శివ నీలకంఠ, నందవరం మండల డాక్టర్ విభాగ అధ్యక్షులు నరహరి రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు బోయరాజు, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గురువ మా భాష, జెరుబండి రఘువీర, 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర, మాజీ కౌన్సిలర్ మల్లీ, దైవంనిన్నే నాగరాజు, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బోయ బజారి, మిట్ట సోమాపురం నరసింహులు, కోటేకల్ పాపన్న, ఇబ్రహీం, తిమ్మాపురం వీరాంజనేయులు, బనవాసి ఫారం రాజ్ కుమార్, కనకవీడు చంద్రశేఖర్ ఆచారి, రవి కుమార్, బందారి యోహాను, బందారి అనూక్, కదిరికోట ప్రేమ్ సాగర్, బందారి చక్రవర్తి, నెరదుప్పల బూత్ అధ్యక్షులు ఉసేనప్ప, పట్టణ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు మంజునాథ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో పి.వి సిందు

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి డిసెంబర్ 24**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహు కేతు సర్ప దోష నివారణ పూజలను భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఒలంపిక్ పతకాల విజేత పూసర్ల వెంకట సింధు. కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు.బుధవారం రాహుకాల సమయం లో సహస్ర లింగం వద్ద రూ 5 వేల రూపాయల ప్రత్యేక రాహు కేతు కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మన్ కొట్టె సాయి స్వాగతం పలికారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్ధ ప్రసాదాలు పి. వి సింధు కు చైర్మన్ కొట్టె సాయి అందజేశారు.

## ప్రశాంతంగా పెసా మండలకమిటీ సభ్యుల ఎన్నిక

**(అరకులోయ ఉదయం న్యూస్)**



అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం పెసా కమిటీ సభ్యుల ఎన్నిక అత్యంత ప్రశాంతంగా జరిగింది అరకులోయ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో మండలానికి చెందిన 14 పంచాయతీల పెసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొని మండల కమిటీని ఎన్నుకున్నారు మండల పెసా కమిటీ అధ్యక్షుడిగా బొండం పెసా కమిటీ అధ్యక్షుడు సుంకరి ఆనందరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా గౌరవ అధ్యక్షులుగా పొద్దు బాలదేవ్ ఎన్నుకోబడ్డారు అలాగే ప్రధాన కార్యదర్శిగా కిల్లో జగన్నాథం ఉపాధ్యక్షులుగా మోస్య రంజిత్ కుమార్ కోశాధికారిగా కిల్లో మహేష్ ఎన్నికయ్యారు అదేవిధంగా జాయింట్ సెక్రటరీగా పాంగి రవికుమార్ ఎన్నికయ్యారు ఇంకా కార్యవర్గ సభ్యులుగా కొర్రా జగబంధు,పాంగి నాగేశ్వరరావు, తామల అప్పారావు, కొర్రబోదన్న,జె వినయ్,పి మిన్ను, ఎస్ సంతోషం, కె దేవదాస్, మల్లన్న, నర్సింగరావు, కె కామేష్, కె అర్జున్, తదితరులు ఎన్నికయ్యారు ఈ కమిటీ ఎన్నికలలో మండలానికి చెందిన112మంది పెసా కమిటి సభ్యులు పాల్గొన్నారు

## యువతను,యువశక్తిని నిర్వీర్యం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం...

### డ్రగ్స్, గంజాయి మరియు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం....డివైఎఫ్ఐ

**ఉదయం న్యూస్ దేవనకొండ డిసెంబర్ 24**

సమాజ అభివృద్ధిలో సమాజ పురోగతిలో యువతది కీలకమైన పాత్రఅని అటువంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై సమాజానికి కుటుంబానికి భారంగా మారుతున్నారని డ్రగ్స్ కు యువత దూరంగా ఈ నేపథ్యంలోనే ఉండాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ ఏఎస్ఐ ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు.....

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్సు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ప్రచారంలో భాగంగా మండలంలోని తేర్నేకల్ గ్రామం నుండి దేవనకొండ వరకు ఆ సంఘం కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా తెర్నేకల్ దేవనకొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ లలో ప్రధాన పాత్ర యువకులదని ఒక దేశం ముందుకెళ్లాలన్నా ఒక ప్రాంతంగాని ,దేశం గానీ ముందుకెళ్లాలన్న, తిరుగమనం చెందాలన్నా యువత పాత్ర అత్యంత కీలకం, నేటి యువకులు భావిభారత నిర్మాతలు అనే సూక్తి యువత కేంద్రంగా వచ్చినది, యువత సమాజానికి దేశానికి భారంగా మారితే దాని పర్యావసనాలు, పరిణామాలు చాలా తీవ్రంగా ఉండి సమాజ పురోగతి మీద దాని ప్రభావం విపరీతంగా ఉంటుందినీ కావున డ్రగ్సు గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు, మత్తు పదార్థాలు అమ్మే వారి పట్ల కఠినంగా పోలీసులు ప్రభుత్వం వివరించాలని వీరి వలన సమాజానికి





మానవుల విలువలకు తీవ్ర ఆటంకం జరుగుతుందని పేర్కొన్నారు కొంతమంది ఆదాయం కోసం యువకుల భవిష్యత్తును పణంగా పెడుతున్నారని మండలంలో గ్రామీణ గంజాయి వినియోగం పెరుగుతుందని వారి పేర్కొన్నారు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల పై ప్రభుత్వ మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నెల్లూరు నగరంలో జరిగిన సంఘటన బాధాకరమని యువకుల తరపున నిలబడిన పెంచలైన హత్య చేయడం డ్రగ్స్ ముఠాల బరితెగింపును తెలియజేస్తుందని వారి పేర్కొన్నారు యువత చేయి చేయి కలిపి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం మొక్కుబడి కార్యక్రమాలు కాకుండా క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను నిరోధించవచ్చని ఆ విధమైన కార్యాచరణ ప్రభుత్వం మొదలు పెట్టాలని వారి కోరారు డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా గంజాయి డ్రగ్స్ వ్యతిరేకంగా డివైఎఫ్ఐ పనిచేస్తుందని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమం సంఘీభావంగా కనేకల్ దేవనకొండ జూనియర్ కాలేజ్ మరి హైస్కూల్ విద్యార్థి విద్యార్థినులు అదేవిధంగా అధ్యాపక బృందం డిటిఎఫ్ నాయకులు గాదె రోషన్న, నబిరసూల్ డిప్యూటీ తాసిల్దార్ రవి పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ కొంతమంది యువత సమాజానికి భారంగా మారుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి దానికి ప్రధాన కారణం యువతలో వస్తున్నటువంటి అన్యవర్గ ధోరణలు లో వాటికి కారణమైనటువంటి దుర్వ్యసనాలు దురాలవాట్లు వాటికి బానిసలుగా కొంత యువత తయారవుతుందను ప్రధానంగా మత్తు పదార్థాలైన డ్రగ్స్ ,గంజాయి తదితర మాదక ద్రవ్యాలకు అదేవిధంగా మద్యం విపరీతమైన వినియోగం వలన యువత సమాజానికి భారంగా మారుతుందను అందువలన మనము, మన కుటుంబాలు, మన ఊరు ,మన రాష్ట్ర ,దేశ భవిష్యత్తుల దృశ్య మత్తు పదార్థాలకు దూరంగా ఉండే ప్రయత్నం చేద్దాం సమాజాన్ని నిర్మించే మనం సమాజ వ్యతిరేక శక్తులుగా కాకుండా సమాజాన్ని ముందుకు తీసుకుపోయే వ్యక్తులుగా డ్రగ్సు గంజాయికి వ్యతిరేకంగా ఉందాంమనీ పేర్కొన్నారు మనము మనతోపాటు ఈ సమాజంలో ఉండే యువతని చైతన్యం చేసే బాధ్యత ప్రతి ఒక్క యువకుడు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అలాంటి అవగాహన కార్యక్రమానికి భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు యువత సహకారంతో నవభారత నిర్మాణానికి కలసి అడుగులో అడిగేద్దాం. సమాజాన్ని మన భవిష్యత్తును బంగారుమయం చేసుకునేందుకు చెయ్యి చెయ్యి కలిపి ముందుకెళదాం. మనం మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం మత్తుకు బానిసలు కాకుండా చూద్దాం అన్నారు , డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి బాలకృష్ణ, జిల్లా నాయకులు రవి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా, డివైఎఫ్ఐ మండల నాయకులు జివిఎన్ఆర్ నాగేంద్ర ,అనిల్ కుమార్, వీరేంద్ర, నాయుడు, కేబీ నాగేంద్ర, కౌలుట్ల, ప్రజా సంఘాల నాయకులు దొడ్డప్ప, పరమేస్ ,లక్ష్మిరెడ్డి ,కెపి రాముడు తదితరులు పాల్గొన్నారు

## మాంసం దుకాణాలపై పశుసంవర్ధక శాఖ ఆకస్మిక తనిఖీ.

**అరకులోయ ఉదయం న్యూస్...**



మండల కేంద్రంలోని మాంసం దుకాణాలపై అరకులోయ మండల పశుసంవర్ధక శాఖ అధికారి శీనయ్య , సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.చికెన్ , మటన్ దుకాణాల్లో నిలువ ఉంటున్న మాంసాలు విక్రయిస్తున్నారని ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదు మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఉన్న మాంసం దుకాణాల్లో తనిఖీ లు నిర్వహించారు.పలు దుకాణాల వద్దకు వెళ్లి నిబంధనలు పాటిస్తున్నారా లేద నిల్వ ఉంటున్న మాంసాలు విక్రయిస్తున్నార అని ఆరా తీశారు.నాణ్యత ప్రమాణాలు పరిశు భ్రత లేని దుకాణాల యాజమాన్యం పై అసహనం వ్యక్తం చేశారు.దుకాణాల్లో ఉన్నా మాంసపు ముక్కల నమున ను సేకరించి నాణ్యత నిర్ధారణ ల్యాబ్ కు పంపిస్తామని తెలిపారు.నాణ్యత లేని చికెన్ మటన్ మాంసాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈగలు, దోమలు రాకుండా దుకాణాల చుట్టూ జాలి అలాగే అపరిశు భ్రంగా ఉన్న ప్రదేశంలో బ్లీచింగ్, వాడాలని అన్నారు.వారితో పశుసంవర్ధక శాఖ సిబ్బంది అనంత్, రఘునాథ్, రామ్ లాల్, రఘురాం, సంజీవ రావు, సాల్మన్, మహేష్, సాయి ,సాల్మన్, అభి, పాల్గొన్నారు.

## బోధి పాఠశాల లో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 24 :**



పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాల లో బుధవారం ప్రీ%-%క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ శేఖర్ మరియు జగదీష్ హాజరయ్యారు. అతిథులు పాఠశాల విద్యార్థులను ఆశీర్వదించి, జీవితంలో లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణనిచ్చేలా ఉత్సాహభరితమైన ప్రోత్సాహకరమైన ప్రసంగాలు చేశారు. వారి మాటలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ, విద్యతో పాటు విలువలు, సంస్కృతి, నైతికత కూడా ఎంతో ముఖ్యమని తెలియజేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, క్రిస్మస్ సందేశాలతో కార్యక్రమం సందడిగా కొనసాగింది. అనంతరం విద్యార్థులకు ప్లమ్ కేక్‌లను పంపిణీ చేసి క్రిస్మస్ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## భాష్యం స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు, జెడ్ఈఓ మాచాని కవిత ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ నాగరాజు భాష్యం స్కూల్లో ముందస్తు క్రిష్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్ఈఓ మాచాని కవిత మాట్లాడుతూ క్రిస్మస్ అంటే దేవుని కుమారుడైన జీసస్ జననం క్రైస్తవులు జరుపుకునే పండగలలో సాంస్కృతిక, మతపరమైన పండుగలలో అతిపెద్ద పండుగ అని ఇది ఏసుక్రీస్తు జన్మదినాన్ని జరుపుకుంటుందని ఇది ప్రతి సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన జరుపుకుంటారని. రోమన్ క్యాథలిక్ చర్చి యేసు జన్మదినాన్ని గుర్తు చేసుకోవడానికి ఎంచుకున్న రోజని అదేవిధంగా ఏసుక్రీస్తు మహిమలను గురించి కవిత గారు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇందులో హెచ్ ఎం అనురాధ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


## దివంగత మాజీ మంత్రి బద్వేలు వీరారెడ్డికి డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఘన నివాళులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

మహానేత మాజీ మంత్రి బిజీ వేముల వీరారెడ్డి వర్ధంతి సందర్భంగా రేపటి రోజు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఘన నివాళులర్పించాలని మనస్ఫూర్తి కోరుకుంటున్నాని డీసీసీబీ చైర్మన్ మంచూరు
సూర్యనారాయణ రెడ్డి కోరారు పార్టీలో కతీతంగా
బిజి వేముల వీరారెడ్డి కి నివాళులు ఆర్పీ పించాలని ఆయన కోరారు వీరారెడ్డి మృతి చెంది 25 సంవత్సరాలు అయినప్పటికీ కడప జిల్లా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన అన్నారు బద్వేలు వీరారెడ్డిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని పేర్కొన్నారు



## టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు సన్మానం.



హొలగుంద మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద విజయదుర్గ రైస్ మిల్ లో టీడీపి నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు బుధవారం మైనార్టీ అధ్యక్షుడిగా మోయిన్ కి టిడిపి నాయకులు శాలువా పూలమాలతో అభినందించారు ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడిగా మోయిన్ మాట్లాడుతూ ఆలూరు ఇంచార్జ్ ఆలూరు వైకుంఠం జ్యోతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠ శివప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు అలాగే మండల టిడిపి నాయకులు అభినందనలు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య సీనియర్ నాయకులు గోవింద్ గౌడ్ సర్పంచ్ హసన్ భాష జనసేన పార్టీ మండల కన్వీనర్ అశోక్ దిడ్డి దిడ్డి నాగప్ప సూరన్న జాకీర్ అత రహిమన్ బుడుగ జంగల్ రామాంజనేయులు ఈబాద్ హుస్సేన్ పీరా పాల్గొన్నారు

## కుట్టు మిషన్ పంపిణీ.

**హొల గుంద ఉదయం న్యూస్**



మండల పరిధిలో గజ్జహళ్లి గ్రామంలో బుధవారంఆలూరు ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ సహకారంతో టిడిపి ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నబి రసూల్ మాట్లాడుతూ గ్రామంలో టిడిపి ప్రభుత్వం అక్కా చెల్లెమ్మలు కుట్టు మిషన్ రూ. 14 వేల ఉన్న సబ్సిడీ ద్వారా ప్రజలకు రూ.7000 కె అందిస్తున్నారు.13 మందికి కుట్టు మిషన్లు అందజేశారు. ఆలూరు ఇంచార్జ్ వైకుంఠంజ్యోతికి అక్కా చెల్లెమ్మలు కృతజ్ఞతలు తెలిపారు.

# సవాళ్లు ఎవరి ప్రయోజనాల కోసం !

రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్లు విసురుకుంటూ..జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళు ,, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పుకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పుడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభ మైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు–రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు–నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతిగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవుతున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పుడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పుడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పుడవన్నీ మాయమైనయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు? మా గవర్నమెంట్ ఉన్నప్పుడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పులు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పుల లైన్లు ఉండె. బీఆర్ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పుల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పుల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది? ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పుడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించింద్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం? కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పుడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పుడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పులపాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పుల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి.




# అందరిలోనూ క్వాంటమ్ టెక్నాలజీపై ఆలోచన

ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ

టెక్ విద్యార్థులతో క్వాంటమ్ టాక్' నిర్వహించిన చంద్రబాబు

అమరావతి,డిసెంబర్23(ఆర్ఎన్ఎ): ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం అని చంద్రబాబు వివరించారు.

సక్సెస్ అయిన ఫార్ములానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేస్తూ ఎలాంటి ప్రణాళికలు రచించారో... ఇప్పుడు క్వాంటం, ఏఐను ప్రమోట్ చేయడానికి అదే స్ట్రాటజీని అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలు, జాతీయ స్థాయిలో తీసుకున్న పాలసీలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతను ముఖ్యమంత్రి సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమైన నిపుణులను, ఉద్యోగులను అందించేందుకు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు విభజిత ఏపీలో క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న హ్యూమన్ రిసోర్సెస్‌ను బిల్డప్ చేస్తున్నారు. ఓవైపు క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలను రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తూనే... మరోవైపు ఏఐ, క్వాంటం నిపుణులుగా యువతను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏపీ నుంచి 50 వేల మంది ఏఐ, క్వాంటం నిపుణలను తీర్చిదిద్దేలా సీఎం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖను ఏఐ హబ్, అమరావతిని క్వాంటం వ్యాలీగా రూపొందించేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఉమ్మడి రాష్ట్రంలో తాను అనుసరించిన పాలసీనే ఏపీ డెవలప్‌మెంట్ కోసం సీబీఎన్ మళ్లీ అమలు చేస్తున్న పరిస్థితి. రాష్ట్రంలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏఐ, క్వాంటం నిపుణులను అందించేలా ఏపీలో ఎకో సిస్టంను చంద్రబాబు తయారు చేస్తున్నారు. మరికొన్ని నెలల్లో ఏపీకి క్వాంటం కంప్యూటింగ్ మెషిన్ రానుంది. మరో ఎడెనిమిది నెలల్లో క్వాంటం వ్యాలీలో క్వాంటం టవర్లు సిద్ధం కానున్నాయి. ప్రణాళికల్లో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా టెక్ స్టూడెంట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున క్వాంటం టాక్ నిర్వహించారు. చంద్రబాబు నిర్వహించిన క్వాంటం టాక్ కార్యక్రమంలో టెక్ స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ అభిప్రాయాలను, ఆలోచనలను సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. క్వాంటం, ఏఐ రంగాలను ఏపీలో ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై విద్యార్థులకు సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పాలసీలు, అభివృద్ధి కార్యక్రమాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువత ఆలోచన చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు.





# గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు

ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీ నియామకంపై డెన్మార్క్ ఆగ్రహం

వాషింగ్టన్,డిసెంబర్23(ఆర్ఎన్ఎ): డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్

స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతిఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ ద్వీపం కొనుగోలుకు ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల మరోసారి స్పష్టంచేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.



## పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !

భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవుతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మాలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022–23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రమాదం ఏర్పడింది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్ర్యంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో

ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు–రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగయం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనించకుండా పేదరికం నుంచి విముక్తి పొందారని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.

## రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి

**బీహార్ సిఎం నితీశ్‌కు థరూర్ ప్రశంసలు**

న్యూఢిల్లీ:కేంద్రంలోని భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఓ సారి మోడీని ప్రశంసిస్తూనే మరోమారు, ఉపాధి చట్టానికి గాంధ్ర పేరు తొలగించడంపైనా విమర్శలు గుప్పించారు. తిరువనంతపురంలో బిజెపి గెలుపును స్వాగతించారు. తాజాగా బిహార్‌లోని ఎన్డీయే కూటమి పాలనను అభినందించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టిందన్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు థరూర్ బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంతకుముందు తాను విన్న దానికంటే బిహార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. రోడ్లు బాగున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ప్రజలు వీధుల్లోకి వస్తున్నారని.. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయన్నారు.

# వారంతా కొత్త ఫాస్ట్‌ట్యాగ్ తీసుకోవాలి..




వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం ఫాస్‌ట్యాగ్ వినియోగిస్తున్నారో వారికి కీలక సూచనలు చేసింది జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్‌హెచ్ఏఐ. ఈనెల 15వ తేదీ లోపు అంటే రేపటి లోపు మరో బ్యాంక్ నుంచి కొత్త పాస్ట్ ట్యాగ్ కొనుగోలు చేయాలని కోరింది. ఫాస్ట్‌ట్యాగ్ వినియోగిస్తున్న వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ వినియోగిస్తున్నారో వారంతే ఈనెల 15వ తేదీలోగా మరో బ్యాంక్ నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ తీసుకోవాలని సూచించింది నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనా×%). దీంతో టోల్ ప్లాజాల వద్ద పెనాల్టీలు, రెట్టింపు ఫీ చెల్లించాల్సిన పరిస్థితుల నుంచి తప్పిచుకోవచ్చని పేర్కొంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ విధించిన ఆంక్షలు మార్చి 15వ తేదీ తర్వాత అమలులోకి రానున్నాయి. దీంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ సేవలన్నీ నిలిచిపోతాయి. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఏఐ పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులకు కీలక సూచనలు చేసింది.

ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు ఈ నెల 15 తర్వాత తమ బ్యాలెన్స్ టాపప్ లేదా రీఛార్జ్ చేసుకోలేరు. అయితే, పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ లో బ్యాలెన్స్ ఉంటే దానిని మార్చి 15 తర్వాత కూడా ఉపయోగించుకునే వీలుంటుంది. కానీ, సరిపడా బ్యాలెన్స్ లేని సందర్భంలో పెనాల్టీలు లేదా రెట్టింపు ఫీజులు కట్టాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలి. ఏవైనా సందేహాలు ఉంటే పేటీఎం పాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు తమ బ్యాంకులను సంప్రదించాలని లేదంటే ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ వెబ్ సైట్లోని ప్రశ్నలు- సమాధానాలను పరిశీలించొచ్చని ఎన్‌హెచ్ఏఐ సూచించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్) వినియోగదార్లతో పాటు వ్యాపారులు తమ బ్యాంక్ అకౌంట్లను మార్చి 15వ తేదీ లోపు ఇతర బ్యాంకులకు మార్చుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఫిబ్రవరి నెలలోనే సూచించిన సంగతి తెలిసింది. ఆర్‌బీఐ ఆంక్షలు తొలుత మార్చి 1 నుంచే అమలులోకి రావాల్సి ఉంది. అయితే, మరి కాస్త సమయం ఇస్తూ గడువును మార్చి 15కు పొడిగించారు. ఇప్పుడు ఈ గడువు సైతం మరో రోజులోనే ముగియనుంది. ఇప్పుడు మరోసారి పొడిగింటే అవకాశాలు లేనట్లే కనిపిస్తోంది. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి అప్డేట్ లేదు. దేశ వ్యాప్తంగా మొత్తం 8 కోట్లకుపైగా పాస్ట్ ట్యాగ్ లు వినియోగంలో ఉన్నాయి.

# మరో కంపెనీ వాటా మొత్తం కొనుగోలు..



భారత అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ తన వ్యాపారాల్ని విస్తరించడంలో దూసుకెళుతున్నారు. తాజాగా మరో డీల్ చేసుకున్నారు. ఇప్పటికే వాల్ట్ డిస్నీతో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రకటించగా.. ఇప్పుడు మరో కీలక ప్రకటన చేసింది. వయాకామ్18లో మరో సంస్థకు ఉన్న13 శాతం వాటాల్ని కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. ఇండియా టెలివిజన్ రంగం వ్యాపారంలో తమకు ఉన్న వాటాల్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయిస్తున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం రోజు ప్రకటన చేసింది. ఈ మేరకు ఇప్పటికే రెండు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరిందని వెల్లడించింది. అయితే నియంత్రణ సంస్థల నుంచి వచ్చే అనుమతులు మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా కొన్ని షరతులు విధించుకున్నామని.. వాటికి రెండు సంస్థలు కట్టుబడి ఉంటే మాత్రమే డీల్ ప్రాసెస్ పూర్తవుతుందని స్పష్టం చేసింది. వయాకామ్18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్ కు ఉన్న 13.1 శాతం వాటాల్ని రూ. 4286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఇంకోవైపు రిలయన్స్, వయాకామ్18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాత మాత్రమే ఈ తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యాక కూడా పారామౌంట్ తన కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఇక ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే.. వయాకామ్ కంపెనీలో రిలయన్స్ వాటా 70.49 శాతానికి చేరుతుంది. భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేస్తామని రిలయన్స్ ఇండస్ట్రస్, అమెరికా సంస్థ వాల్ట్ డిస్నీ ఇప్పటికే ప్రకటించాయి. విభిన్న భాషల్లో మొత్తం 120 టీవీ ఛానెల్స్ (స్టార్ ప్లస్, కలర్స్, స్టార్ గోల్డ్ వంటి ఎంటర్‌టైన్మెంట్ ఛానెళ్లు, స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్18 వంటి క్రీడా ఛానెళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ (హాట్‌స్టార్, జియో సినిమా) కలిగి ఉండటం సహా దేశవ్యాప్తంగా చూస్తే 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలోనే అతిపెద్ద సంస్థగా ఇది అవతరిస్తుంది. డీల్‌లో భాగంగా.. స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుందని రెండు సంస్థలు తెలిపాయి. విలీనం అనంతరం.. సంస్థ విలువ రూ. 70,352 కోట్లుగా ఉండొచ్చని అంచనా. ఇంకా సోనీ, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలతో పోటీపడేందుకు విలీన అనంతర సంస్థలో రూ. 11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు అంగీకరించింది రిలయన్స్ ఇండస్ట్రీస్.

# శాలరీ, అద్దె, క్యాష్ విత్ డ్రా, డిపాజిట్లు..

ఆదాయపు పన్ను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, కొన్ని లావాదేవీలపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ కట్ అవుతుంది. అందులో జీతం, ఇంటి అద్దె, వడ్డీ ఆదాయాలు, నగదు ఉపసంహరణ, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటివి ఉన్నాయి. మరి ఆయా ట్రాన్సాక్షన్లపై దేనికి ఎంత టీడీఎస్ రేటు ఉంది? అనే లిస్ట్ ఓసారి పరిశీలిద్దాం. జీతం, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం, కమీషన్, ఇంటి రెంటు, డివిడెండ్లు వంటి ఆదాయాలపై నిర్దేశిత పరిమితి దాటి రాబడి ఉంటే ఆయా ట్రాన్సాక్షన్లపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్) కట్ అవుతుంది. అయితే, టీడీఎస్ అనేది నిబంధనల ప్రకారం.. ఒక్కో ట్రాన్సాక్షన్‌కు ఒక్కో విధంగా ఉంది. ఉదాహరణకు ఒక వ్యక్తి నెలకు రూ.50 వేలు ఆ పైన ఇంటి రెంటు చెల్లిస్తున్నాడు అనుకుందాం. ఇంటి యజమానికి రెంటు చెల్లించే ముందే దానిపై 5 శాతం టీడీఎస్ కట్టాల్సి ఉంటుంది. టీడీఎస్ డిడక్షన్‌కి సంబంధించిన రూల్స్ కచ్చితంగా అనుసరించాల్సి ఉంటుంది. అలాగే టీడీఎస్ రిటర్న్స్ ఫైల్ చేయాలి. లేదంటే పెనాల్టీలు పడే అవకాశం ఉంది. కొన్ని సార్లు చట్టపరమైన చర్యలూ ఎదుర్కోవలసి వస్తుంది.

**194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి.సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.**

టీడీఎస్ రేట్లు అనేవి ఆదాయ స్థాయి, ఎక్కడి నుంచి వస్తుంది?, ఆదాయం పొదుతున్న వ్యక్తి రెసిడెంటా, నాన్ రెసిడెంటా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని కేసుల్లో టీడీఎస్ డిడక్ట్ చేయకపోతే 7 ఏళ్ల వరకు జైలు శిక్ష సైతం పడే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 276బీ ప్రకారం జైలు శిక్ష సైతం ఉంటుంది. డబ్బులు చెల్లిస్తున్నప్పుడు సంబంధిత రేటులో టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది. నిర్దేశిత సమయంలోపు టీడీఎస్ సర్టిఫికేట్ తీసుకోవాలి. ఇంటి రెంటు విషయానికి వస్తే రూ.50 వేలు, ఆపైన రెంటు చెల్లిస్తే అద్దెకు ఉండే వ్యక్తి ఫామ్ 26క్యూసీ దాఖలు చేసిన తర్వాత యజమానికి 15 రోజుల్లోగా ఫామ్ 16సీ అందించాల్సి ఉంటుంది.

ఏ ట్రాన్సాక్షన్లకు ఎంత టీడీఎస్ రేటు?

సెక్షన్ 192 ప్రకారం నెలవారీ జీతంపై బేసిక్ ఎగ్జెంప్షన్ ఉంటుంది. బేసిక్ శాలరీని బట్టి టీడీఎస్ కట్ చేస్తాయి కంపెనీలు సెక్షన్ 192ఏ ప్రకారం.. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ప్రీమెచ్యూర్ విత్ డ్రా చేస్తే రూ.50 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన విత్ డ్రా చేస్తే పాన్ కార్డు ఇచ్చిన వారికి 10 శాతం, పాన్ కార్డు ఇవ్వకుంటే 20 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 193 ప్రకారం.. సెక్యూరిటీలపై వడ్డీ రూ.5000 వరకు మినహాయింపు ఉంటుంది. ఈ లిమిట్ దాటితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194 ప్రకారం.. డివిడెండ్ ఆదాయంపై రూ.5000 వరకు మినహాయింపు లభిస్తుంది. ఈ పరిమితి దాటితే 10 శాతం టీడీఎస్ ఉంటుంది. సెక్షన్ 194ఏ ప్రకారం.. బ్యాంకులు, పోస్టాఫీసు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం సీనియర్ సిటిజన్లకు అయితే రూ.50 వేల వరకు మినహాయింపు లభిస్తుంది. జనరల్ కస్టమర్లకు రూ.40 వేల వరకు ఎలాంటి టీడీఎస్ ఉండదు. లిమిట్ దాటితే 10 శాతం చొప్పున టీడీఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194బీ ప్రకారం.. లాటరీ, పజిల్స్, కార్డు ఆటల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194బీఏ ప్రకారం.. ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా ఆదాయం వస్తే ఎలాంటి మినహాయింపులు లేవు. 30 శాతం టీడీఎస్ కట్టాల్సిందే. సెక్షన్ 194బీబీ ప్రకారం.. గుర్రపు పందేల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ పడుతుంది.



సెక్షన్ 194డీ ప్రకారం.. వ్యక్తులు, కంపెనీలకు ఇన్సూరెన్స్ కమీషన్ వస్తే రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే వ్యక్తులకు అయితే 5 శాతం, కంపెనీలకు అయితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194డీఏ ప్రకారం.. లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియం రూ.1 లక్ష వరకు మినహాయింపు ఉంటుంది. దాటితే 5 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.

194ఐ ప్రకారం.. ఇంటి అద్దె విషయంలో ప్లాంట్, మెషనరీ కోసం రూ.2,40,000 వరకు మినహాయింపు ఉంటుంది ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే ల్యాండ్, బిల్డింగ్, ఫర్నీచర్ దాని కోసం రూ.2.40 లక్షల మినహాయింపు ఉంటుంది. ఆపైన 10 శాతం టీడీఎస్ కట్టాలి. 194 ఐఏ ప్రకారం.. వ్యవసాయ భూమి మినహా స్థిరాస్తి లావాదేవీలకు రూ.50 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 1 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఎన్ ప్రకారం.. క్యాష్ విత్ డ్రా చేసినప్పుడు కోఆపరేటివ్ సొసైటీల్లో రూ.3 కోట్లు, ఇతరులకు రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. వివిధ బ్యాంకు ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేస్తే రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. యాప్ ల ద్వారా విత్ డ్రా చేస్తే రూ.20 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే రూ.1 కోటి దాటితే 5 శాతం టీడీఎస్ పడుతుంది.

# క్రిస్టియన్లకు, పార్శీలకు సీఏఏ వర్తింపు.. కానీ ముస్లింలకు మాత్రం నో..



ప్రస్తుతం దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి వచ్చింది. ఈ సీఏఏ ద్వారా 3 దేశాల్లో ఉన్న మైనారిటీలు అక్కడ హింసకు గురై.. శరణార్థులుగా సరిహద్దులు దాటి భారత్‌లోకి చేరుకుని నివసిస్తున్న 6 మతాలకు చెందిన వారికి భారత పౌరసత్వం అందించనున్నారు. అయితే ఇందులో ముస్లింలకు పౌరసత్వం ఇవ్వకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్శీలు, క్రిస్టియన్లకు కూడా భారత పౌరసత్వం అందించి.. ముస్లింలను మినహాయించడం ఏంటనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రశ్నలకు తాజాగా కేంద్రమంత్రి అమిత్ షా సమాధానాలు ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2019 లోనే ఈ సీఏఏ పార్లమెంటు ఆమోదం పొందినా.. అమలు చేయడానికి మాత్రం దాదాపు 5 ఏళ్లు పట్టింది. ఇందుకు ప్రధాన కారణం.. సీఏఏ ద్వారా ముస్లింలకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం నిరాకరించడం. దీని వల్లే ప్రస్తుతం దేశంలోని కొన్ని వర్గాలు, ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన, నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. అయితే పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి భారత దేశంలోని వలస వచ్చిన హిందువులు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, పార్శీలు, బౌద్ధులకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఈ సీఏఏను తీసుకువచ్చారు. అయితే ఇందులో ముస్లింలకు అవకాశం కల్పించకపోవడమే వివాదానికి కారణం అయింది. ముస్లింలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదు అనే విషయాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తాజాగా స్పష్టం చేశారు. దేశంలోని ప్రతిపక్షాలు, కొన్ని వర్గాలు.. సీఏఏ అమలుపై చేస్తున్న విమర్శలను అమిత్ షా సమర్థవంతంగా తిప్పికొట్టారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాల్లో మతపరమైన హింసకు గురై.. 2014 డిసెంబర్ 31 వ తేదీకి ముందు భారత్‌లోకి శరణార్థులుగా వచ్చిన వారికి పౌరసత్వం కల్పించేందుకే ఈ సీఏఏను తీసుకువచ్చినట్లు అమిత్ షా స్పష్టం చేశారు. భారత్‌లో పుట్టిన మతాలు అయిన పార్శీలు, క్రిస్టియన్లకు కూడా భారత పౌరసత్వం కల్పించి.. ముస్లింలను ఎందుకు వదిలేశారు అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిం జనాభా కారణంగా ప్రస్తుతం ఆ ప్రాంతం భారతదేశంలో భాగం కాదని.. వారికోసం కొంత భూభాగం ఇచ్చేశారని తెలిపారు. ఈ సందర్భంగానే అఖండ భారత్‌లో భాగమై మతపరమైన హింసకు గురైన వారికి ఆశ్రయం కల్పించడం భారత దేశానికి నైతికంగా, రాజ్యాంగ పరంగా బాధ్యత అని తాను నమ్ముతానని అమిత్ షా స్పష్టం చేశారు. అఖండ భారత్ అంటే ప్రస్తుతం ఉన్న భారత్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, నేపాల్, మయన్మార్, పాకిస్తాన్, శ్రీలంక, టిబెట్‌లలో విస్తరించి ఉంది. దేశ విభజన సమయంలో పాకిస్థాన్‌లో 23 శాతం మంది హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం ఆ సంఖ్య 3.7 శాతానికి పడిపోయిందని తెలిపారు. వారంతా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. వారంతా భారత్‌కు రాలేదని.. బలవంతంగా మతమార్పిడికి గురయ్యారని.. తీవ్ర అవమానాలకు గురయ్యారని పేర్కొన్నారు. ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించబడ్డారని వెల్లడించారు. వారంతా ఎక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. మన భారత పార్లమెంటు, రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకోకూడదా అని అన్నారు. 1951 లో బంగ్లాదేశ్ జనాభాలో 22 శాతం హిందువులు ఉండగా.. 2011 లో అది 10 శాతానికి తగ్గిపోయిందని తెలిపారు. 1992 లో ఆఫ్ఘనిస్థాన్‌లో 2 లక్షల మంది సిక్కులు, హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం అక్కడ 500 మంది మాత్రమే మిగిలిపోయారని వెల్లడించారు. అలాంటి వారు తమ మత విశ్వాసాల ప్రకారం జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు. అఖండ భారత్‌గా ఉన్నప్పుడు వాళ్లు కూడా మన సోదరులు, సోదరీమణులు, తల్లులు అని అమిత్ షా తెలిపారు.

ఇక ముస్లింలలో షియా, బలూచ్, అహ్మదీయులు తీవ్రంగా పీడించబడుతున్నారని.. వారి గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అన్ని వర్గాలను కలిపి ముస్లిం కూటమిగానే పరిగణిస్తారని వెల్లడించారు. అయితే ముస్లింలు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిన అమిత్ షా.. దాని కోసం రాజ్యాంగంలో ఒక నిబంధన కూడా ఉందని తెలిపారు. ముస్లింలు కూడా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని.. అయితే జాతీయ భద్రత, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేకుండా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి సరిహద్దులు దాటి భారత్‌లోకి వచ్చిన మైనారిటీలకు పౌరసత్వం అందించేందుకే ఈ సీఏఏ చట్టమని స్పష్టం చేశారు. ఇక ఎలాంటి పత్రాలు లేకుండా శరణార్థులుగా వచ్చిన వారికి సంబంధించి ప్రభుత్వం ఒక పరిష్కారాన్ని కనుక్కుంటుందని అమిత్ షా తెలిపారు. తనకు తెలిసి 85 శాతం మందికిపైగా శరణార్థులకు పత్రాలు ఉన్నాయని వెల్లడించారు.

**1951 లో బంగ్లాదేశ్ జనాభాలో 22 శాతం హిందువులు ఉండగా.. 2011 లో అది 10 శాతానికి తగ్గిపోయిందని తెలిపారు. 1992 లో ఆఫ్ఘనిస్థాన్‌లో 2 లక్షల మంది సిక్కులు, హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం అక్కడ 500 మంది మాత్రమే మిగిలిపోయారని వెల్లడించారు. అలాంటి వారు తమ మత విశ్వాసాల ప్రకారం జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు. అఖండ భారత్‌గా ఉన్నప్పుడు వాళ్లు కూడా మన సోదరులు, సోదరీమణులు, తల్లులు అని అమిత్ షా తెలిపారు. ఇక ముస్లింలలో షియా, బలూచ్, అహ్మదీయులు తీవ్రంగా పీడించబడుతున్నారని.. వారి గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అన్ని వర్గాలను కలిపి ముస్లిం కూటమిగానే పరిగణిస్తారని వెల్లడించారు. అయితే ముస్లింలు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిన అమిత్ షా.. దాని కోసం రాజ్యాంగంలో ఒక నిబంధన కూడా ఉందని తెలిపారు.**

# కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూ




ఎన్నికల కమిషనర్లుగా అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ, అరుణ్ గోయల్ అనుహ్య రాజీనామాతో కేంద్ర ఎన్నికల సంఘంలో ఏర్పడిన ఖాళీల భర్తీకి కసరత్తు కొలిక్కి వచ్చింది. ప్రధాని నేతృత్వంలో సెలక్షన్ కమిటీ గురువారం భేటీ అయ్యింది. మొత్తం 212 మంది పేర్లలో ఆరుగుర్ని వడపోసి .. చివరకు ఇద్దర్ని ఎంపిక చేశారు. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కానీ, ఇంతలోనే కాంగ్రెస్ ఎంపీ లీక్‌లు ఇవ్వడం గమనార్హం.

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించినట్టు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌధరీ గురువారం వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్నికల కమిషనర్ల నియమాక కమిటీలో అధీర్ రంజన్ చౌధురి సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం ప్రధాని ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్ కుమార్ కొనసాగుతుండగా.. సహాయ కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించారు. అనూప్ చంద్ర పాండే గత ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయగా.. గతవారం మరో కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. కొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా.. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దీంతో ఇద్దరు కమిషనర్ల నియామకం అనివార్యమైంది. కానీ, కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే.. అధిర్ రంజన్ ఛౌదరీ పేర్లను వెల్లడించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధీర్‌తో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం అధిర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది.. తొలుత నాకు 212 పేర్లను పంపించారు.. సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను వెల్లడించారు. చివరకు పంజాబ్‌కు చెందిన సుఖ్‌బీర్ సింగ్ సంధు, కేరళకు చెందిన జ్ఞానేశ్ కుమార్‌లను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి' అని ఆయన వ్యాఖ్యానించారు.

# జమిలీ ఎన్నికలకు జై కొట్టిన కోవింద్ కమిటీ..

ప్రస్తుతం దేశవ్యాప్తంగా జమిలీ ఎన్నికలు అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూ ప్రధాని మోదీ గత కొన్నాళ్లుగా తన వాణిని వినిపిస్తూ ఉన్నారు. అయితే, జమిలీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా అనే చర్చ రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ క్రమంలోనే ఒకే దేశం ఒకే ఎన్నికపై కసరత్తు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కమిటీని నియమించింది. తాజాగా ఈ కమిటీ నివేదిక అందజేసింది. నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ కీలక ప్రతిపాదనలు చేసింది. దీనికి సంబంధించిన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసిన కమిటీ.. జమిలీ ఎన్నికలకు జైకొట్టింది. మొదటగా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఒకవేళ హంగ్ ఏర్పడితే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం మరో ఐదేళ్లకు ఎన్నికలను మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని సూచించింది. తొలిసారి జరిగే జమిలీ ఎన్నికలకు అన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితి లోక్‌సభ ఎన్నికల తేదీ నాటికే ముగుస్తుందని స్పష్టం చేసింది. జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కమిటీలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు పేర్కొంది. జమిలీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ప్రణాళిక ఉండాలని, అందుకు అవసరమైన సామాగ్రి, సిబ్బంది, భద్రతా బలగాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. జమిలీ ఎన్నికల ఉమ్మడి ఓటర్ల జాబితా, ఆయా రాష్ట్రాల అధికారులతో కలిసి లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు ఐడీ కార్డులను రూపొందించాల్సి ఉంటుంది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక'ల నిర్వహణ ద్వారా పారదర్శకత పెరుగుతుందని కోవింద్ కమిటీ అభిప్రాయపడింది. జమిలీ ఎన్నికల ద్వారా భారతీయుల ఆకాంక్షలు సాకారమవుతాయని, అలాగే, పరిపాలనా వ్యవస్థ వృద్ధి చెందుతుందని నివేదిక పేర్కొంది. దేశంలో ప్రస్తుత ప్రభుత్వ పదవీకాలం ముగిసినప్పుడు లేదా కొన్ని కారణాల వల్ల రద్దైనప్పుడు పార్లమెంటు సభ్యులను ఎన్నుకునే సాధారణ ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతాయి. అయితే, ఒకే దేశం.. ఒకే ఎన్నిక గురించి ప్రదాని నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ప్రస్తావించారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో 2024లో జమిలీ ఎన్నికలను చేర్చనున్నట్టు తెలిపారు. ఇక, రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, ఆర్థిక కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాశ్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేలు సభ్యులుగా ఉన్నారు. కాగా, దేశంలో 1967 వరకూ లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కొన్ని రాష్ట్రాల్లో గడువుకంటే ముందుగానే అసెంబ్లీలు రద్దయ్యాయి. అలాగే, లోక్‌సభ కూడా మొదటిసారి గడువుకు ముందే 1970లో రద్దుకాగా.. 1971లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు.

# కొత్త రోషన్‌ని చూస్తారు



తెలుగు సినీ ప్రేక్షకులకు మేకా రోషన్ సుపరిచితమే. శ్రీకాంత్, ఊహల దంపతుల కుమారుడిగా సినీ నేపథ్యంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోషన్ చిన్న వయసులోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. 2016లో విడుదలైన 'నిర్మలా కాన్వెంట్' సినిమాతో అరంగేట్రం చేసిన రోషన్, తొలి చిత్రంతోనే మంచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సినిమాకు గాను ఆయన సైమా ఉత్తమ తొలి నటుడు అవార్డును కూడా సొంతం చేసుకోవడం విశేషం. ఆ తర్వాత 'పెళ్లి సందD'తో హీరోగా ఎంట్రీ ఇవ్వగా.. కొంత గ్యాప్ తీసుకుని నటుడిగా తనను తాను మలచుకునే ప్రయత్నం చేశారు. తొందర పడకుండా, పరిపక్వతతో పాత్రలు ఎంచుకోవాలనే ఆలోచనతో ముందుకు సాగిన రోషన్ ఇప్పుడు కొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. రోషన్ తాజా చిత్రం ' ఛాంపియన్ '. ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను యాక్షన్ వార్ డ్రామాగా రూపొందించారు. అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. 1948 కాలాన్ని నేపథ్యంగా తీసుకుని రూపొందిన ఈ కథలో బైరాన్‌పల్లి చరిత్రకు లింక్ చేస్తూ, మైఖేల్ విలియమ్స్ అనే ఫిక్షనల్ పాత్ర చుట్టూ కథను నడిపించారు. రోషన్ ఇందులో ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. యాక్షన్, ఎమోషన్, ప్రేమకథ అన్నీ సమపాళ్లలో ఉండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా పీరియాడిక్ సెటప్, యుద్ధ వాతావరణం, పోరాట సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ నేపథ్యంలోనే తాజా ఇంటర్వ్యూలో రోషన్ తన సినిమా ప్రయాణం, 'ఛాంపియన్' విశేషాలు గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సాధారణంగా హీరోలు 25 ఏళ్ల వయసులో తెరపైకి వస్తారని, కానీ తాను 21 ఏళ్లకే ఇండస్ట్రీలోకి వచ్చానని రోషన్ గుర్తు చేసుకున్నారు. అందుకే 'పెళ్లి సందడి' తర్వాత కావాలనే గ్యాప్ తీసుకుని, తనను తాను నటుడిగా మార్చుకున్నానని తెలిపారు. 'ఛాంపియన్' సినిమా కోసం మూడేళ్ల పాటు ప్రయాణం చేయడం తనకు ఎంతో నేర్పిందని అన్నారు.

ఈ సినిమాలో ఫుట్‌బాల్ ప్లేయర్ పాత్ర కోసం శారీరకంగా, మానసికంగా సిద్ధమయ్యానని రోషన్ వెల్లడించారు.

# 'లెనిన్' కీలక అప్డేట్



అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇదొక రాయలసీమ బ్యాక్ డ్రాప్ రూరల్ యాక్షన్ డ్రామా. ఇందులో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తోంది. నటుడు శివాజీ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ ఇంకా అఫీషియల్ గా అనౌన్స్ చేయలేదు. కానీ శివాజీ పలు ఇంటర్వ్యూలలో తాను నటిస్తున్న సంగతి కన్ఫార్మ్ చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

'లెనిన్' మూవీలో చాలా ఇంపార్టెంట్ క్యారక్టర్ ప్లే చేస్తున్నట్లు కొన్ని నెలల క్రితమే వెల్లడించారు. అది హీరోకి బాబాయ్ పాత్ర అనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం 'దండోరా' సినిమా ప్రమోషన్స్ లో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్న శివాజీ.. 'లెనిన్'లో తన పాత్ర గురించి మాట్లాడారు. అఖిల్ సినిమాలో ఎతిరాజులు అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. కథలో లెనిన్ పాత్ర తర్వాత అంత ప్రాధాన్యత ఉన్న క్యారక్టర్ తనదేనని చెప్పారు. ఈ సినిమా అఖిల్ కి మంచి బ్రేక్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్టోరీ ఉందని, స్క్రీన్ ప్లే చాలా బాగుంటుదని తెలిపారు. ఇప్పటికే 30 రోజులు షూటింగ్ లో పాల్గొన్నానని, తన పాత్రకి సంబంధించి దగ్గర దగ్గర ఇంకో 20 రోజుల షూటింగ్ ఉంటుందని తెలిపారు. శివాజీ చెప్పిన దాన్ని బట్టి చూస్తుంటే, సినిమాలో ఆయన ఫుల్ లెన్త్ రోల్ చేస్తున్నారని అర్థమవుతోంది. మనం ఎంటర్ప్రైజెస్, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ 'లెనిన్' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో అఖిల్ మునుపెన్నడూ చూసిన విధంగా మాస్ అండ్ రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్ కి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. గుబురు గడ్డం, కోర మీసాలు, పొడవాటి జుట్టుతో అక్కినేని వారసుడు అందర్నీ ఆశ్చర్యపరిచారు.

# కన్నడ బ్యూటీ



కన్నడ సినీ పరి శ్రమ నుంచి వచ్చి దక్షిణాది సినిమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్న ఆషికా రంగనాథ్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. 2016లో కన్నడ చిత్రం 'క్రేజీ బాయ్'తో ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఆషికా ఆ తర్వాత 'రాంబో 2', 'మధగజ', 'రేమ్యో' వంటి సినిమాలతో కన్నడలో క్రేజీ హీరోయిన్‌గా ఎదిగింది. గ్లామర్‌తో పాటు నటనలోనూ మెప్పించే ఈ బ్యూటీకి అక్కడ మంచి మార్కెట్ ఏర్పడింది. ఆ తర్వాత తమిళంలో 'పట్టత్తు అరసన్', 'మిస్ యూ' వంటి చిత్రాల్లో నటించి భాషా అవరోధాలను దాటుతూ తన పరిధిని విస్తరించింది. ఇక తెలుగులో కళ్యాణ్ రామ్ సరసన 'అమిగోస్' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆషికా నాగార్జునతో 'నా సామి రంగ'లో నటించి సంక్రాంతి హిట్‌ను ఖాతాలో వేసుకుంది.

'నా సామి రంగ' సినిమాలో ఆషికా చేసిన గ్లామర్ షోతో పాటు ఆమె నటనకు కూడా మంచి ప్రశంసలు వచ్చాయి. ఆ సినిమా హిట్ అయిన వెంటనే ఆషికాకు ఆఫర్స్ క్యూ కడతాయని అనుకున్నారు. కానీ అంచనాలకు తగ్గట్టు అవకాశాలు రాకపోయినా, ఆమె ఎంచుకుంటున్న ప్రాజెక్టులే ఇప్పుడు ఇండస్ట్రీని ఆశ్చర్యపరుస్తున్నాయి. తాజాగా ఆషికా వరుసగా సీనియర్ హీరోల సినిమాల్లో మెయిన్ లీడ్‌గా ఎంపికవడం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఆషికా మెగాస్టార్ చిరంజీవి హీరోగా, మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం ' విశ్వంభర 'లో కీలక పాత్రలో నటిస్తోంది. మెగాస్టార్ లాంటి లెజెండరీ హీరో సినిమాలో అవకాశం దక్కడం ఏ కొత్త హీరోయిన్‌కైనా పెద్ద మైలురాయి. ఇదే సమయంలో మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాలో కూడా ఆషికా హీరోయిన్‌గా ఎంపికైంది. ఇలా వరుసగా నాగార్జున, చిరంజీవి, రవితేజ లాంటి సీనియర్ హీరోల సరసన నటించే అవకాశాలు రావడం ఆమె కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే అవకాశముందని సినీ వర్గాలు అంటున్నాయి.

# నోరా ఫతేహికి యాక్సిడెంట్



బాలీవుడ్ సెన్సేషనల్ డ్యాన్సర్, నటి నోరా ఫతేహి రోడ్డు ప్రమాదానికి గురైన ఘటన అభిమానుల్లో ఆందోళన కలిగించింది. ముంబైలో జరుగుతున్న ప్రముఖ అమెరికన్ డీజే డేవిడ్ గెట్టా 'సన్‌బర్న్' సంగీత కార్యక్రమానికి వెళ్లే సమయంలో ఆమె ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ప్రధాన రహదారి వద్ద వేగంగా వచ్చిన మరో కారు ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నోరాకు స్వల్ప గాయాలు కావడంతో పాటు తలకు దెబ్బ తగిలినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ముంబై పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెను పరీక్షించి తలకు చిన్నగాయం తప్ప అంతర్గత రక్తస్రావం కాలేదని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. ఈ ప్రమాద వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. అయితే నోరా స్వయంగా సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ తాను బాగానే ఉన్నానని, అభిమానులు ఎవరూ టెన్షన్ పడాల్సిన అవసరం లేదని వెల్లడించింది. విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినప్పటికీ, తన వృత్తిపట్ల ఉన్న అంకితభావంతో అదే రాత్రి సన్‌బర్న్ 2025 వేదికపై ప్రదర్శన ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. అంతేకాదు, అక్కడే తన తదుపరి అంతర్జాతీయ సింగిల్ టీజర్‌ను కూడా ఆవిష్కరించడం విశేషంగా మారింది. ప్రమాదం జరిగినప్పటికీ స్టేజ్‌పైకి వచ్చి ప్రదర్శన ఇవ్వడం ఆమె ధైర్యానికి నిదర్శనమని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఇదిలా ఉండగా నోరా ఫతేహి ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్‌తో పాటు సౌత్ ఇండస్ట్రీలోనూ ఆమెకు వరుస అవకాశాలు వస్తున్నాయి. తమిళ స్టార్ ఫ్రాంచైజీ 'కాంచన' సిరీస్‌లో భాగంగా రూపొందుతున్న 'కాంచన 4'లో ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే కన్నడ స్టార్ ప్రాజెక్ట్ 'KD: ది డెవిల్'లోనూ నోరా నటిస్తోంది. బాలీవుడ్‌లో ఇషాన్ ఖట్టర్‌తో కలిసి 'ది రాయల్స్' అనే వెబ్ సిరీస్‌లో కూడా ఆమె ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఈ ప్రాజెక్టులు ఆమె కెరీర్‌ను మరింత విస్తరించేలా ఉన్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# రంగంలోకి యూవీ క్రియేషన్స్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటేనే తెలుగు సినిమా అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన ఉత్సాహం కనిపిస్తుంది. స్టార్‌డమ్, అభిమాన బలం, రాజకీయాల్లోనూ చురుకైన పాత్ర ఇవన్నీ కలసి ఆయన ప్రతి సినిమా చుట్టూ భారీ అంచనాలను ఏర్పరుస్తాయి. అలాంటి అంచనాల మధ్య విడుదలైన చిత్రం 'ఓజీ పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే కీలక మలుపుగా నిలిచింది. సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ పవర్ స్టార్‌ను స్టైలిష్, ఇంటెన్స్ అవతారంలో చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విడుదలైన తొలి రోజునుంచే సినిమా బాక్సాఫీస్ వద్ద బలమైన వసూళ్లను నమోదు చేసింది. చాలా కాలంగా సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న పవన్ కళ్యాణ్‌కు 'ఓజీ' రూపంలో గట్టి విజయం దక్కింది. ఈ చిత్రం ఆయన కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది.


డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దానయ్య నిర్మించిన ఈ సినిమా, భారీ బడ్జెట్‌తో, పాన్ ఇండియా టార్గెట్‌గా తెరకెక్కింది. పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రెజెన్స్, యాక్షన్ సన్నివేశాలు, సుజిత్ టేకింగ్ కలిసి మాస్‌తో పాటు యూత్ ఆడియెన్స్‌ను కూడా థియేటర్లకు రప్పించాయి. నెగిటివ్ ప్రచారానికి పెద్దగా అవకాశం ఇవ్వకుండా సినిమా నిలకడగా వసూళ్లు రాబట్టడంతో, 'ఓజీ'ని పవర్ స్టార్ కమ్‌బ్యాక్ మూవీగా అభిమానులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమా విడుదల తర్వాత మరో ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది. 'ఓజీ'కి సీక్వెల్‌గా 'ఓజీ 2' కూడా ఉంటుందని సినిమా సక్సెస్ మీట్‌లో మేకర్స్ ప్రకటించడం ఫ్యాన్స్‌లో జోష్‌ను మరింత పెంచింది. అప్పటి నుంచి ఈ సీక్వెల్ ఎప్పుడు ప్రారంభమవుతుంది? పవన్ కళ్యాణ్ లుక్ ఎలా ఉండబోతోంది? కథ ఏ స్థాయిలో ఉంటుందన్న చర్చలు సోషల్ మీడియాలో జోరుగా సాగాయి. ఇప్పటికే 'ఓజీ'తో ఏర్పడిన హైప్ కారణంగా 'ఓజీ 2'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే తాజాగా టాలీవుడ్‌లో వినిపిస్తున్న వార్తలు అభిమానులను కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, 'ఓజీ 2' నిర్మాణం నుంచి డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ తప్పుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నిర్ణయానికి గల కారణాలపై అధికారిక స్పష్టత లేకపోయినా, భారీ బడ్జెట్, భవిష్యత్ కమిట్‌మెంట్స్ లేదా ప్రొడక్షన్ ప్లానింగ్ అంశాలు కారణమై ఉండొచ్చని టాక్. దీంతో ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ భవితవ్యంపై కొంతకాలం అనిశ్చితి నెలకొంది.

జరుగుతోంది. ఇప్పటికే పలు బ్లాక్‌బస్టర్ సినిమాలను నిర్మించిన అనుభవం ఉన్న యూవీ ప్రొడక్షన్స్ ఈ ప్రాజెక్ట్‌ను చేపడితే, 'ఓజీ 2' స్థాయి మరింత పెరిగే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. అయితే ఈ అన్ని చర్చల మధ్య 'ఓజీ 2'పై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా కొంత సమయం పట్టే అవకాశముందని తెలుస్తోంది. 'ఓజీ' రిలీజ్ తర్వాతి కమిట్‌మెంట్స్, పవన్ కళ్యాణ్ ఇతర ప్రాజెక్టులు క్లియర్ అయిన తర్వాతే సీక్వెల్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈలోపు పవర్ స్టార్ అభిమానులు మాత్రం ప్రతి చిన్న అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తూ 'ఓజీ 2'పై అంచనాలను రోజురోజుకు మరింత పెంచుకుంటున్నారు.

# మెస్మరైజ్ చేసిన కియారా



కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'టాక్సిక్'. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది దీనికి ట్యాగ్‌లైన్. 'కేజీయఫ్' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత ఆయన్నుంచి రాబోతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ఒక విభిన్నమైన కథాంశంతో, హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రెట్టింపు చేసింది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ని చిత్ర బృందం పరిచయం చేసింది. 'టాక్సిక్' సినిమాలో పలువురు స్టార్ హీరోయిన్లు నటిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. యష్ కి జోడీగా కియారా అద్వానీ నటిస్తోందని.. నయనతార, హ్యూమా ఖురేషి కీలక పాత్రలు పోషిస్తున్నారని చెప్పుకుంటున్నారు. కానీ ఇంతవరకూ మేకర్స్ ఏదీ అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఇప్పుడు కియారా హీరోయిన్‌గా నటిస్తుందనే విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, ఆమె ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చేసింది. ఇందులో ఆమె నదియా అనే పాత్రలో నటిస్తున్నారని తెలిపింది. కియారా అద్వానీ ఈ పోస్టర్ లో గ్లామరస్ లుక్ చాలా ఇంటెన్సివ్‌గా కనిపిస్తోంది. డిఫరెంట్ హెయిర్ స్టైల్ తో ఆమె గత చిత్రాల కంటే భిన్నంగా కనిపిస్తోంది. కియారా కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇప్పుడు 'టాక్సిక్'లో నదియా పాత్ర ఆమెకు సౌత్ ఇండస్ట్రీలో మరింత క్రేజ్ తీసుకురావడం ఖాయంగా కనిపిస్తోంది. 'ఎంఎస్ ధోనీ' బయోపిక్ తో గుర్తింపు తెచ్చుకున్న కియారా అద్వానీ.. 'భరత్ అనే నేను' వంటి బ్లాక్ బస్టర్ సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత ఆమె తెలుగులో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' సినిమాలు తీవ్ర నిరాశ పరిచాయి. హిందీలో కియారా ఖాతాలో 'కబీర్ సింగ్', 'షేర్షా', 'గుడ్ న్యూజ్', 'భూల్ భులయ్యా 2' వంటి హిట్ సినిమాలు ఉన్నాయి. ఇప్పుడు యశ్‌తో కలిసి 'టాక్సిక్' చిత్రంతో ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



# వాడొక వరస్ట్ ఫెలో

మాస్ మహారాజా రవితేజ గత కొంతకాలంగా వరుస ఫ్లాపుల్లో ఉన్నారు. ఆయన నటించిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. 'ధమాకా' తర్వాత ఒక్కటంటే ఒక్క సోలో హిట్టు కూడా లేదు. మధ్యలో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' బ్లాక్ బస్టర్ సాధించినా, అది మెగాస్టార్ చిరంజీవి ఖాతాలోకి వెళ్లిపోయింది. 'మాస్ జాతర' సినిమాపై అభిమానులు బోలెడన్ని ఆశలు పెట్టుకుంటే.. అది కూడా మాసోడిని దెబ్బేసింది. దీంతో ఇప్పుడు అందరూ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంపై హోప్స్ పెట్టుకున్నారు. కిషోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ హీరోగా తెరకెక్కుతున్న సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇది మహారాజా కెరీర్ లో 76వ చిత్రం. ఇందులో ఆశికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.